# 3

# దేవత్వమనగా నేమి?

"క్రొత్త నిబంధన పర్యాయ పదాలు" అనే తన ప్రామాణిక గ్రంథంలో, దేవుని పరిపూర్ణతలో వ్యక్తపరచే ఒకే క్రొత్త నిబంధన పదం *theotes* (కొలస్సీ. 2:9) అని రిచర్డ్ సి. ట్రంచ్ అన్నాడు.[1] దాన్ని "దేవత్వమని" (AV, ASVలోను), "దేవుడు" (NASB, NIVలోను) అని తర్జుమా చేయబడింది. దేవుడు (RSV) అనేది *theos* నుండి తీయబడింది, మరియు, "దేవుడు" "ప్రార్థించబడువాడు." "దేవత్వమనే" పదంలో ఎంత చేర్చబడిందనేది ఏ నరునికి తెలియదు. యోబును జోఫర్ యిలా సవాలు చేశాడు: "దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవునిగూర్చి నీకు పరిపూర్ణజ్ఞానము కలుగునా?" (యోబు 11:7). "దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నదని" వ్రాసిన పౌలు మాటలను ఎవడూ తర్కించడు (1 తిమోతి 3:16). తన జీవిత కాలంలో దేవుని గూర్చిన సంపూర్ణతను ఎప్పుడు గ్రహించగలననే యోచనను అతడు వదలివేసినట్టున్నాడు: "ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు" (రోమా 11:33).

అనుభవ పూర్వకమైన విధానంలో, తన్నుగూర్చి మనం ఎరగాలని దేవుడు కోరుతున్నాడు అలాగు ఎరిగితేనే మనం పరలోకం వెళ్లగలం. "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3). అసాధ్యమైన దానిని ప్రేమగల దేవుడు మననుండి కోరడం లేదు. మరియు ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు (1 యోహాను 5:3). ఆ మార్గమున పోవు మూఢుడైనను దేవుని గూర్చి రక్షింపబడగల జ్ఞానాన్ని పొందగలడు (యెషయా 35:8). "ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి" (ఎఫెసీ. 5:17).

## "ఎలోహిమ్" అనే పదం

*Theos* అనే గ్రీకు పదం "ప్రార్థింపబడువాడు" అనేదాన్ని సూచిస్తుంది. *'elohim* అనే హెబ్రీ పదంలో ఆలాటి తలంపే ఉంది, "భయపడవలసినవాడు" లేక "పూజింపదగిన వాడు"[2] అని అర్థమిస్తుంది. ఈ విధంగా ఎలోహిమ్ అంటే ఆరాధింపబడువాడు అనే భావం వచ్చింది. ఏదియెలాగున్నా, ఆ పదం వ్యాకరణ ప్రకారము బహువచనమైయుండి అక్షరార్థంగా నిర్గమ. 20:3లో ఉన్నట్టు "దేవుళ్లు" అని అక్షరార్థంగా తర్జుమా చేయ బడుతుంది: "నేను తప్ప వేరొక (*'elohim*) దేవుడు (దేవుళ్లు) నీకు ఉండకూడదు." ఆది కాండం1:1లో: ఖచ్చితంగా అదే రూపం కనబడుతుంది "ఆదియందు దేవుడు (*'elohim*) భూమ్యాకాశములను సృజించెను." ఈ బహువచన రూపాన్ని బట్టి, బైబిలు బహు దేవతా వాదాన్ని బోధిస్తుందని తప్పుపట్టారు. ఆ ప్రకారమే, "ఆదియందు దేవుళ్లు భూమ్యాకాశము లను సృజించెను" అని ఆదికాండం 1:1ని తర్జుమా చేశారు. ఒకే సత్య దేవుడున్నాడని బైబిల్లోని మిగిలిన లేఖన భాగాలు గట్టిగా

చూపుతున్నందున (ద్వితీయో. 6:4; 1 కొరింథీ. 8:6), ఏ పండితుడును ఆదికాండం 1:1ని "దేవుళ్లు" అని తర్జుమా చేయలేదు. ఆదికాండం 1:1 ఎక్కువ మంది దేవుళ్లు అనే సిద్ధాంతాన్ని బోధించనప్పుడు, *'elohim* అనే బహువచన పదం ఎందుకు? సంఖ్యకు సంబంధించిన బహువచనంతో పాటు, ఠీవితోకూడిన బహువచనం, గౌరవపదమైన బహువచనం పురాతనకాలం వారు వాడినట్టు పురాతన వస్తు శాస్త్రం సూచించింది. ఆదికాండం 42:30లో కూడా గౌరవ పదమైన బహువచనం వాడబడింది. అక్కడ "ఆ మనుష్యుడు, ఆ దేశము యొక్క ప్రభువులు, మాతో కఠినముగా మాటలాడెను" అని యోసేపు యొక్క సహోదరులు అక్షరార్థంగా అన్నారు. అయితే, తర్జుమాదారులు ఆ బహువచనాన్ని ఏకవచనానికి మార్చి "ఆ దేశపు ప్రభువు" అని తర్జుమా చేశారు.

దేవునికి (*'eloah*) అనే ఏకవచన పదం లేఖనాల్లో అరుదుగా వినియోగింపబడింది. అయితే బహువచన రూపం మాత్రం 2,570 సార్లు కన్పిస్తుంది. తర్జుమాదారులు ఏకరీతిగా అన్నిచోట్ల ఆదికాండం 1:1 వలెనే తర్జుమా చేసి ఆంగ్లంలో మాత్రం "God" అనే పదంలోని మొదటిదానికి పెద్ద అక్షరం పెట్టారు. ఏ దేవుడైనా లేక అనేక మంది దేవుళ్లు సృష్టికర్తలై ఉంటారని ఏ బైబిలు విద్యార్థియు ఆలోచింపడు.

## ముగ్గురైయున్న

*'Elohim* అనే బహువచనానికి మరొక ప్రాముఖ్యత ఉండవచ్చు. బైబిల్ దేవత్వం ఒక యూనిట్ అయ్యున్నా (*ehad* అని ద్వితీయో. 6:4లోను; *heis* అని 1 కొరింథీ. 8:6లోను), ఆయన ముగ్గురైయున్న – త్రిమూర్తియై ఉన్నాడు. ఆది. 1:26లో, "మనము మన స్వరూపమందు నరులను చేయుదము" అని దేవుడన్నాడు. దేవుని ఆత్మ సృష్టి కార్యములో భాగమైయున్నట్టు బైబిలు రెండో వచనం అంటుంది. తక్కిన వచనాలను బట్టి (యోహాను 1:3; కొలస్సీ 1:16) సృష్టిలో క్రీస్తుకు భాగముంది. గనుక దేవత్వమనేది స్పష్టంగా ముగ్గురుతోకూడిన వ్యక్తియై ఉన్నాడు. ముగ్గురు ఎలా ఒక్కడై, ఒక్కడు ముగ్గురైయున్నాడనేది బయలుపరచబడని విషయం (ద్వితీయో. 29:29), కాని బైబిలు వాస్తవం మాత్రం నిర్వివాదమైనది.

## తండ్రియైన దేవుడు

సమాధానమను బంధమందు సహోదరుల ఐక్యత కంటెను ఎక్కువ ప్రశస్తమైనవి లోబడని విశ్వాసపు అంశాలు, "ఆత్మయు ఒక్కడే ... ప్రభువు ఒక్కడే ... (మరియు) అందరికి తండ్రియైన దేవుడొక్కడే" అనేవి (ఎఫెసీ. 4:4–6). యేసు తాను తండ్రినని చెప్పుకోలేదు. (యెషయా 9:6 లోని "నిత్యుడగు తండ్రి" అనేది "నిత్యత్వానికి తండ్రి" అని తర్జుమా చేస్తే ఆయన కాలంలేని తనాన్ని అది సూచిస్తుంది) యేసు యొక్క గ్రహింపులో, "తండ్రియనే" (Being) బీయింగ్ తనకు వేరుగా ఉన్నాడు. [యేసు] ఆయన మీద ఆనుకున్నాడు, ఆయనకు ప్రార్థన చేశాడు. యేసు యొక్క విన్నపం, "తండ్రీ" అని (17:1లో ఉన్నట్టు) ప్రారంభమయ్యింది. మరియు ఆయన ప్రసంగాల్లో శ్రోతలకు "మా తండ్రి" మరియు "మా పరలోకపు తండ్రి" అని తెలిపాడు (మత్తయి 5:45, 48). విశ్వం యొక్క దేవుని "మా తండ్రీ" అని సంబోధించుడని తన శిష్యులకు తెలిపారు (మత్తయి 6:9). బేతనీ సమాధుల దొడ్డివద్ద, యేసు కన్నులెత్తి, "–తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి

వినుచున్నావని నేనెరుగుదును; ..." (యోహాను 11:41, 42).

సిలువ యొక్క వేదనకు యేసు సమీపిస్తూ ఉండగా, ఆయన యిలా అన్నాడు: "ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది; నే నేమందును? – తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము; అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకు వచ్చితిని; తండ్రీ, నీ నామము మహిమపరచితినని చెప్పెను" (యోహాను 12:27, 28 ఎ). దేవత్వమంతా యేసు క్రీస్తేనన్న తప్పుడు భావన, యేసు ప్రార్థనకు జవాబు యిచ్చే శబ్దంచేత తప్పుగా రుజువు చేయబడింది – ఆ శబ్దం పరలోకంనుండి యిలా వచ్చింది: "నేను దానిని మహిమపరచితిని, మరల మహిమపరతును ..." (యోహాను 12:28బి). "కాబట్టి అక్కడ నిలుచుండి వినిన జనసమూహము – ఉరిమెను అనిరి. మరికొందరు – దేవదూత ఒకడు ఆయనతో మాటలాడెననిరి." దేవత్వంలోని యిద్దరు సభ్యుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ సంఘటన వివరిస్తుంది.

తండ్రికి అబ్బా అనే అరామి పదంలో అసాధారణమైన సన్నిహితత్వం మరియు పరిచయపు ఫీలింగ్‌ను కనుగొనడానికి కొందరు ప్రయత్నించారు. "అబ్బా" అని అరామిలో అన్నా, *pater* అని గ్రీకులో అన్నా ఫాదర్ అని ఆంగ్లంలో అన్నా సరిగ్గా ఒకే అర్థం. గొల్గొతా ప్రార్థనలో యేసు అరామి, గ్రీకు అనే రెండు భాషల్లోని పద రూపాలను ఉపయోగించాడు (మార్కు 14:36). తనకు వేరుగానున్న (Being) సజీవునకు, మరణము, జీవము అనేవాటిపై అధికారమున్నట్టు యేసు గుర్తించినవానికి ఆయన ప్రార్థించాడు. "తండ్రి"యని ఎవనిని ఆయన పిలిచాడో ఆయనకు పాపములు క్షమించు అధికార మున్నట్టును క్రీస్తు గుర్తించాడు. తన్ను చంపువారి కొరకు సిలువపైనుండి యేసు ప్రార్థించుతూ, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని" పలికాడు (లూకా 23:34). స్పష్టంగా "తండ్రియైన దేవుడు" అని పిలువబడే సర్వోత్కృష్టమైన (Being) సజీవుడు ఉన్నాడు. ఆయన "కుమారుడైన దేవునికిని," "పరిశుద్ధాత్మ దేవునికిని" వ్యత్యాసంగా ఉన్నాడు.

## కుమారుడైన దేవుడు

"... నరులను చేయుదము" (ఆది. 1:26) అని తండ్రియైన దేవుడు అన్నప్పుడు, సృష్టి నిర్మాణ కార్యక్రమములో కుమారుడైన దేవుడు సంబంధం కలిగియున్నట్టు ముందుగానే గమనించడం జరిగింది. దేవత్వంలోని రెండవ వ్యక్తి పాత నిబంధనలో "యెహోవా దూతగా" తెలియబడినట్టు చాలామంది వ్యాఖ్యాన కర్తలు నమ్ముతారు (ఆది. 16:7; 22:15, 16; 31:11, 13; నిర్గమ. 3:2–4 చూడు). ఏదియెలాగున్నా, "యెహోవా దూత" – కుమారుడైన దేవుడైయున్నట్టయితే, ఆయన ఆరాధనను నిరాకరించే వాడు కాడు (న్యాయాధి. 13:16). యేసును గూర్చి తండ్రియైన దేవుడు, "దేవదూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు" (హెబ్రీ. 1:6). యెహోవా దూత ప్రముఖమైన వ్యక్తియేగాని, అతడు దేవత్వంలోని రెండవ వ్యక్తి కాడు.

అగ్ని గుండములో నెబుకద్నెజరు చూచిన నలుగురు మనుష్యులను గూర్చి మాట్లాడినప్పుడు ("నాల్గవ వాని రూపము దేవతల రూపమును పోలినదని" చెప్పాడు; దానియేలు 3:25) KJVలో దేవుని కుమారుని పోలినదనే తర్జుమాను చూచినవారు, షద్రకు, మేషకు, అబెద్నెగోలతో యేసు ఉన్నారని తలంచేలా కొందరిని చేసింది. ఆయన అయ్యుండవచ్చు, కాని అక్షరార్థంగా చూస్తే అది సరిగా ఉన్నట్టు గోచరించదు. నెబుకద్నెజరు ఎరిగినట్టు "నాల్గవవాని రూపము దేవతల

రూపమును పోలినది” అనే తర్జుమా సరిపోతుంది. విగ్రహారాధికుడైన నెబుకద్నెజరు దేవత్వంలో రెండవ వ్యక్తియైన దేవుని కుమారుని గూర్చి ఎరగడం అసమంజసం.

పాత నిబంధన దినాల్లో దేవత్వంలోని రెండవ వ్యక్తి చురుకుగా పని చేస్తున్నట్టు స్పష్టంగా ఉంది. ఆయన సృష్టికర్తయై యుండడం మాత్రమే గాక, ఆయన ఇశ్రాయేలీ యులతో అరణ్యంలో ఉన్నాడు. ఆత్మ సంబంధమైన బండగా ఆయన వారిని వెంబడించాడు. ఆ బండలోనుండి నీళ్లను వారు త్రాగారు (1 కొరింథీ. 10:4).

ఒక భావంలో నరులందరు దేవుని కుమారులైయున్నారు (లూకా 3:38 చూడు), మరొక భావంలో దేవదూతలు దేవుని కుమారులనబడ్డారు (యోబు 1:6; 2:1); కాని యేసు మాత్రమే ప్రత్యేకమైన భావంతో దేవుని కుమారుడనబడ్డాడు (కీర్తన. 2:7; యోహాను 1:18). ఆయన ఒక్కడే జనతైక కుమారుడు, ఆయన అద్వితీయుడు. భౌతికంగా పరిశుద్ధాత్మవలన కన్యయైన మరియకు పుట్టాడు (లూకా 1:35). అయితే, ఈ బేత్లెహేము యొక్క ప్రవచన సంఘటన (“నేడు నేను నిన్ను కనియున్నాన”నే ప్రవచనం; కీర్తన. 2:7). ఆనంద భరితుడైన తండ్రికి సంబంధించింది కాదు. కానీ అది ప్రభువైన యేసు పునరుత్థానాన్నీ, దేవుని సముఖంలో కిరీటం ధరింపబడి యాజకుడుగా అభిషేకింపబడిన దానికి పరలోకపు ఆనందాన్ని అలంకార రూపంలో తెలిపేదైయుంది (అపొ. 13:33; హెబ్రీ. 1:5; 5:5).

దేవత్వంలోని రెండవ సభ్యుడుగా ఆయన ఎన్నడును అక్షరార్థంగా కనబడినవాడు కాదు. పుట్టినవాడైన కుమారుడు ఎన్నడును తండ్రియంత వయస్సు గలవాడైయుండడు. యేసు కనబడినవాడైనట్టయితే, ఆయన మొదటివాడైయుండడు (ప్రకటన 1:17). దేవుడు సృష్టించిన దానికి ఆయన ఆరంభమైనవాడు కాదు, కాని ఆయన దానిని ఆరంభించిన వాడైయున్నాడు (ప్రకటన 3:14). ఆయన తానే ఆరంభమైయున్నాడు (ప్రకటన 22:13). ఆయనకు ముందుగా ఉన్నదేదీ లేదు, ఎందుకంటే ఆయన కాలమునకు అతీతుడుని (మీకా 5:2; ప్రకటన 1:17). అందువలన, అలంకార భావంలోనే యేసు దేవుని కుమారుడుగా పిలువబడ్డాడు. ఆయన ఏ భావంతో దేవుని కుమారుడైయున్నాడో, ఆ భావంలో సమస్త నరులకు ఆయన ఎంతో హెచ్చయినవాడును, దేవదూతలకంటె ఎంతో హెచ్చయినవాడైయున్నాడు. ఆయన దేవునికంటె తక్కువవాడు కాడు.

తండ్రియైన దేవుని కంటెను, పరిశుద్ధాత్మ దేవునికంటెను ఆయన తక్కువైన దేవత్వంగలవాడు కాదు. మరొక సంతోష భరితమైన ప్రవచనంలో, క్రీ.శ. 30లో పెంతెకొస్తున తన కుమారునికి పట్టాభిషేకం చేయబోయే సమయంలో పలికే మాటలు వ్రాయబడ్డాయి: “దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును ...” (కీర్తన. 45:6). తండ్రియైన దేవుడు యేసును దేవా అని సంబోధిస్తున్నాడు. దీనిని హెబ్రీ రచయిత యిలా తెలిపాడు: “కుమారుని గూర్చియైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది ...” అని ఆయన అన్నాడు (హెబ్రీ. 1:8). కీర్తన. 45:6 RSV తర్జుమాలో తండ్రి, యేసును “దేవా” అని పిలిచేది సంపూర్ణంగా ఎత్తి వేయబడడం దుఃఖకరం: “నీ దైవిక సింహాసనము నిరంతరము నిలుచును.” RSV యేసుకు దైవిక సింహాసనాన్ని యిచ్చి, ఆయన దేవత్వాన్ని తీసివేస్తుంది.

క్రీస్తు నరావతారాన్ని గూర్చిన మరొక ప్రవచనం (ఆయన కన్య గర్భాన జన్మిస్తాడనేది; యెషయా 7:14) ఆయన దేవత్వానికి కావలసినది. ఎందుకంటే, ఆయన కన్య గర్భమందే జన్మించలేదనుకో, మనకంటే ఆయన ఎక్కువగా దైవమైయుండడు. ప్రవచనంలోని ఆ

వచనమే ఆయనకు "ఇమ్మానుయేలను" పేరునిస్తుంది. అది ఆయన విషయంలో దేవత్వాన్ని సూచించింది: "దేవుడు మనతో ఉన్నాడు" (మత్తయి 1:23). కేవలం యింకా ఏ మర్త్యునికైనా, "ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి [నిత్యత్వానికి తండ్రి], సమాధానకర్తయగు అధిపతి" అనే యేసు యొక్క బిరుదులు తగనివైయుండేవే (యెషయా 9:6, 7).

కుమారుడైన దేవుడు నరరూపుదాల్చుతాడనే మరో ప్రవచనం మీకాచే యివ్వబడింది. బేత్లెహేములో జన్మించేవాడు అక్కడ ఆరంభమైనవాడు కాడని, ఆయన పురాతన కాలం మొదలుకొని శాశ్వత కాలం ప్రత్యక్షమౌతూనే ఉన్నాడని ఆ ప్రవక్త తెలిపాడు (మీకా 5:2).

యేసు దేవుని కుమారుడుగా స్పష్టమైన, అయితే, అలంకారికమైన వివరణ ముందుగానే యివ్వబడింది (కీర్తన. 2:7). యేసు బాప్తిస్మం పొందినప్పుడు, వినబడునట్లు తండ్రి ఆ బిరుదునే ఉపయోగించాడు, మరలా రూపాంతరపు కొండమీద కూడా ఆయన (తండ్రియైన దేవుడు) అదే బిరుదును ఉపయోగించాడు (మత్తయి 3:17; 17:5). అదే ప్రత్యేకమైన భావంతో, ఆయన నీళ్లమీద నడచిన పిమ్మట యేసు దేవుని కుమారుడని ఆయన శిష్యులు ప్రకటించారు (మత్తయి 14:33). అలాగే ఫిలిప్పుదైన కైసరయలో, నజరేయుడైన వడ్రంగికి దేవత్వం పేతురు యొక్క ఒప్పుకోలు ఆరోపించింది (మత్తయి 16:16).

యేసుకు యెహోవా సాక్షులు "ఒక దేవత" "a god" (యోహాను 1:1)గా తగ్గించిన లేఖన భాగాన్ని, బైబిలు పండితులు చేసిన సరియైన తర్జుమా యేసు "దేవుడు" అని చూపుతుంది. "ముగ్గురైయున్న" అనే భావనను తొలిగించాలనే ప్రయత్నంలో యెహోవా సాక్షులు బహు దేవతా వాదంలోనికి దిగారు. "దేవుని"నుండి యేసును "ఒక దేవత" (a god)కు తగ్గించడంలో (అసలైన గ్రీకు ప్రకారమని వారంటారు), 6వ వచనం గుండా దాన్ని తీసికొని వెళ్లలేకపోయారు; ఎందుకంటే బాప్తిస్మమిచ్చు యోహాను "ఒక దేవత" ("a god") వద్దనుండి పంపబడిన మనుష్యుడని తర్జుమా చేయడానికి వారు తెగించారు (అక్కడ గ్రీకు మార్చబడలేదు). పైగా, యోహాను 20:28లో, "నా ప్రభువా, ఒక దేవత" అని తోమా యేసును గూర్చి అన్నట్టు తర్జుమా చేయడానికి వారికి ధైర్యం చాలదు (అక్కడ కూడా గ్రీకు అలాగే ఉండిపోయింది). యేసు కేవలం "ఒక దేవత" ("a god") అని నమ్ముతారేగాని, తోమా అలా తలంచినట్టు వారు చెప్పుకోరు.

ఆయనను దేవునితో సమానునిగా చేయజూచిన ఎవనినైనా యేసు యొక్క శత్రువులు ఎదిరించారు (యోహాను 5:18), అయితే క్రీస్తు యొక్క సహజ గుణం ఎలాటిదంటే – ఆయన దేవునితో సమానుడని చెప్పుకొనడంలో ఏ దోపిడి జరగలేదని పౌలు స్థిరపరచాడు (ఫిలిప్పీ. 2:6). ఈ భావంలో, తానును తండ్రియును ఏకమైయున్నట్టు యేసు అన్నాడు (యోహాను 10:30). వారు ఒక్క వ్యక్తి అయ్యుండడంలో ఏకమైయుండలేదు, కాని తన తండ్రి ఎంతగా దేవత్వపు లక్షణం కలిగియున్నాడో యేసు కూడా అంతే దేవత్వపు లక్షణం కలిగియుండడంలో ఏకమైయున్నారు.

తండ్రితో ఏకమైయున్నట్టు చెప్పుకున్నది తన్ను రాళ్లతో కొట్ట జూచినవారికి ఆయన "దేవుడు" అని చెప్పుకున్నట్టు స్పష్టంగా అర్థమయ్యింది (యోహాను 10:33). భూ సంబంధమైన కుమారుడు తన తండ్రివంటి రక్తమాంసాలు కలిగియున్నట్టే, తన తండ్రివంటి సహజ లక్షణాన్నే యేసు కలిగియున్నాడు (*charakter tes hupostaseos autou*; హెబ్రీ. 1:3) ఆయన తత్త్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు (the exact duplicate of His substance).

యేసు తన తండ్రి "వంటి" *(homoios)* వాడు అని నాల్గవ శతాబ్దంలో ఆరియస్ వాదించాడు, కాని తన "తండ్రివలె" ఆయన అదే (substance) మూర్తిమంతము కలిగినవాడని అథానియస్ అన్నాడు.[3] దేవుని యొక్క పరిపూర్ణతలో యేసు ఏ కొరత లేనివాడు, ఎందుకంటే దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా ఆయనయందు నివసిస్తుంది (కొలస్సీ. 2:9).

## పరిశుద్ధాత్మ దేవుడు

భౌతిక సృష్టిలో నిర్మాణం తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు పాలుపొందడం మాత్రమేగాక, దేవుని ఆత్మ అని పిలువబడిన ఒక (Being) వ్యక్తి (ఆది. 1:2) కూడా భూమిని కప్పిన అగాధ జలములమీద అల్లాడుతూ ఉండేవాడు. ఈ (Being) వ్యక్తి ప్రాణులను సృజించడంలో పాల్గొన్నాడు (కీర్తన. 104:30; యోబు 33:4). న్యాయాధి పతులను, ప్రవక్తలను ప్రేరేపించుతూ, పరిశుద్ధాత్మ ఇశ్రాయేలీయుల మధ్య నివసించాడు (సంఖ్యా. 11:17, 25, 29; 2 సమూ. 23:2; హగ్గయి 2:5), అయితే ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసి పరిశుద్ధాత్మను దుఃఖపరచారు (యెషయా 63:10, 11). పరిశుద్ధాత్మ తనను విడిచి పోకుండాలని దావీదు ప్రార్థించాడు (కీర్తన. 51:11).

ఈ (Being) వ్యక్తి, యేసు బాప్తిస్మం పొందినప్పుడు, పావురము ఆకారంలో ఆయన మీదికి దిగివచ్చి నిలిచాడు (మత్తయి 3:16); ఈ విధంగా క్రీస్తు ఆత్మను కొలత లేకుండ కలిగియున్నాడు (యోహాను 3:34). ఆయన ప్రసంగాలు, కనికరంగల ఆయన కార్యాలు కొంతవరకు సాధ్యం చేయబడ్డాయి. ఎందుకంటే, "**ప్రభువు** ఆత్మ నా మీద ఉన్నద"ని ఆయన చెప్పాడు (లూకా 4:18; అపొ. 10:38 చూడు).

యేసు లోకాన్ని విడిచిపెట్టబోయే సమయాన్ని ఎరిగియుండి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానం ఆయన తన అపొస్తలులకు చేశాడు. పరిశుద్ధాత్మ ఆదరణ కర్తయని, సత్య స్వరూపియైన ఆత్మ అని, లోకం ఆయనను పొందలేదని ప్రభువు వారికి తెలియజేశాడు (యోహాను 14:16, 17; KJV చూడు). ఆయన అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపిస్తాడు, యేసు వారికి బోధించిన వాటి జ్ఞాపకాలను సంపూర్ణం చేస్తాడు. రాబోయే సంగతులను వారికి తెలుపుతాడు (యోహాను 14:26; 16:13). పరిశుద్ధాత్మ వారిమీదికి రావడాన్ని ముంపు ("బాప్తిస్మం"; అపొ. 1:5బి) అని పిలుస్తారు. ఆయననుండి వారు శక్తి పొందుతారు (8 వ.). అపొస్తలుల ద్వారా ఆయన పని చేయడాన్ని "ఆత్మసంబంధమైన పరిచర్య" అని అంటారు (2 కొరింథీ. 3:8). ఆయనను దూషించడం క్షమాపణ లేనిదై ఉంటుంది (మత్తయి 12:32). ఆత్మ దావీదునందు నివసించడానికి ఒక భావంలో కొంత వ్యత్యాసంగా, క్రొత్త నిబంధన సంఘ సభ్యులు పరిశుద్ధాత్మను పొందుతారు (యోహాను 7:39; అపొ. 2:38; 5:32; గలతీ. 4:6).

ఆత్మకు రక్తమాంసాలు ఉండవు (లూకా 24:39), అయినా, దేవత్వంలోని తక్కిన యిద్దరు సభ్యులకు వేరుగా పరిశుద్ధాత్మకు మనస్సు ఉంది (రోమా 8:27). ఆయనకు సమస్త విషయాలు తెలుసు (1 కొరింథీ. 2:11). ఆయన వినగలడు, మాట్లాడగలడు, ప్రార్థించగలడు (యోహాను 16:13; రోమా 8:26). ఆయన దుఃఖపడగలడు (ఎఫెసీ. 4:30). ఆయన కాలానికి అతీతుడు (హెబ్రీ. 9:14). ఆయనతో అబద్ధమాడితే దేవునితో అబద్ధమాడినట్టు (అపొ. 5:3, 4). దేవత్వంలోనున్న తక్కిన యిద్దరు సభ్యులకంటే ఆయన ఏ మాత్రము తక్కువ

దేవత్వంగలవాడు కాదు. నీటి బాప్తిస్మము జరిగించేటప్పుడు పరిశుద్ధాత్మ యొక్క నామం కూడా ఉచ్చరించవలసిందిగా యేసు తెలిపాడు:

> అయితే యేసు వారియొద్దకు వచ్చి – పలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:18–20).

## బాంధవ్యము

దేవత్వంలోని ముగ్గురు వ్యక్తుల మధ్యగల సంబంధమేమి? దేవుడైయుండడంలో, దేవ లక్షణం, స్వభావం కలిగియుండడంలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఒక్కటే అయ్యున్నా అధికారంలో వారు ఒక్కటే కాదు. ఇప్పుడు, క్రొత్త నిబంధన యుగంలో, క్రీస్తు అన్నిటిని నింపువాడు (ఎఫెసీ. 1:23) మరియు సర్వములో సర్వమైయున్నవాడు (కొలస్సీ. 3:11). ఆయనను అమర్యాదగా చూడడం తండ్రిని అగౌరవంగా చూచినట్టే ఔతుంది (యోహాను 5:23); అయినా క్రీస్తు దేవునివాడు (1 కొరింథీ. 3:23); మరియు తండ్రి ఆయనకు శిరస్సైయున్నాడు (1 కొరింథీ. 11:3). దేవుడు యేసుకంటే గొప్పవాడు (యోహాను 14:28); ఆయన అందరికంటె గొప్పవాడు (యోహాను 10:29) మరియు అందరికి పైగా ఉన్నాడు (ఎఫెసీ. 4:6). పరలోకమందు సమస్తమును తనకు లోబరచిన తండ్రికి క్రీస్తు తానే లోబడియుంటాడు (1 కొరింథీ. 15:28).

తండ్రియు క్రీస్తును (కలిసి) – ఆత్మను లోకంలోనికి పంపారు (యోహాను 14:16; 15:26), మరియు పరిశుద్ధాత్మ చేయునదంతయు క్రీస్తును మహిమపరచడం (యోహాను 16:14). అందువలన, పరిశుద్ధాత్మకు చేసే ప్రార్థనలు సరియైనవి కావు. నేడు, దేవుని చిత్తంవలన, కుమారుని మీద ప్రతిదీ కేంద్రీకరించబడవలసి ఉంటుంది. తండ్రికి సర్వోత్కృష్టమైన ఆదిపత్యముంది, అయితే క్రైస్తవ యుగంలో, తన కుమారుని తనకంటె కూడా తాత్కాలికంగా హెచ్చించడం ఆయన చిత్తమైయుంది. ఈ పరిస్థితి తీర్పు జరిగేవరకు కొనసాగుతుంది ఎందుకంటే తండ్రి ఎవనికిని తీర్పు తీర్చడుగాని, కుమారుడు తీర్పు తీర్చుతాడు (యోహాను 5:22). అప్పుడు, కాలం అనేది కాలం లేని స్థితికి మార్చబడి నప్పుడు, దైవికమైన అధికారపు ఏర్పాటు (తండ్రి నెంబర్ ఒకటి, కుమారుడు రెండు, పరిశుద్ధాత్మ మూడు) అనేది తిరిగి అమలులోనికి వస్తుంది.

---

సూచనలు

[1]Richard C. Trench, *Synonyms of the New Testament* (London: N.p., 1880; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1978), 7. [2]William Gesenius, *A Hebrew and English Lexicon of the Old Testament,* trans. Edward Robinson, ed. Francis Brown, S. R. Driver, and Charles A. Briggs (Oxford: Clarendon Press, 1957), 43. [3]క్రీస్తు యొక్క నిత్య స్వభావంపై ఆరియస్ మరియు అథానియస్ అనే వారు భేదాభిప్రాయం కలిగియున్న సంఘ పితరులు. క్రీ.శ. 435లో నైసియా కౌన్సిల్ అధికార పూర్వకంగా ఆరియస్ యొక్క ఉద్దేశాన్ని ఖండించింది. దేవుని యొక్క నిత్యత్వపు

దైవికమైన స్వభావాన్ని క్రీస్తు పంచుకోలేదని, ఆయన తక్కువగు స్థానంలో నిలిచియున్నవాడని, సృజింపబడినవాడని ఆరియస్ యొక్క ఉద్దేశం. ఈ ఉద్దేశం తప్పుగా తీర్మానించబడింది.